ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
శనివారం 9 నవంబరు 2024
www.prajaaswaramdaily.com
2 pm

## ముంబయికి
# సీఎం రేవంత్

హైదరాబాద్, ప్రజాస్వరం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముంబయికి చేరుకున్నారు. మహారాష్ట్ర పీసీసీ కార్యాలయంలో రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు, ఏఐసీసీ జాతీయ మీడియా కమిటీ ఛైర్మన్ పవన్ ఖేరా సమావేశం అయ్యారు. మహారాష్ట్ర ఎన్నికలు నవంబర్ 20న జరుగనున్నాయి. నిన్న సీఎం రేవంత్ తన పుట్టినరోజు సందర్భంగా సంగెం, భీమలింగం, ధర్మారెడ్డి పల్లి నుంచి నాగిరెడ్డి వరకు పాదయాత్ర చేశారు సీఎం.





# మరోసారి వివాదం

## నాగార్జున సాగర్ వద్ద ఏపీ, తెలంగాణ అధికారుల మధ్య గొడవ

**కుడి కాల్వ వాటర్ రీడింగ్ నమోదుకు తెలంగాణ అధికారులు రాక**

**ఏపీ అధికారులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత**

**సర్దిచెప్పిన సాగర్ ఎస్ఈ కృష్ణమోహన్**



హైదరాబాద్, ప్రజాస్వరం: ఏపీ, తెలంగాణ అధికారుల మధ్య నాగార్జున సాగర్ వద్ద మరోసారి వివాదం చోటుచేసుకుంది. కుడి కాల్వ వాటర్ రీడింగ్ నమోదుకు తెలంగాణ అధికారులు వచ్చారు. వీరిని ఏపీ అధికారులు అడ్డుకోవడంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనపై కేఆర్ఎంబీ యాజమాన్యానికి తెలంగాణ అధికారులు సమాచారమిచ్చారు. ఇరు రాష్ట్రాల అధికారులకు సాగర్ ఎస్ఈ కృష్ణమోహన్ సర్దిచెప్పారు.

## ఏపీ నైతిక విలువల సలహాదారుగా
# చాగంటి కోటేశ్వరరావు



అమరావతి: ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావుని ఆంధ్రలోని కూటమి ప్రభుత్వం నైతిక విలువల సలహా దారుగా నియమించింది. ఈ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల రెండో జాబితాను విడుదల చేసింది. మొత్తం 55 మందికి రెండో జాబితాలో చోటు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. అందులో చాగంటి కోటేశ్వరరావుకు చోటు దక్కింది. ఆయన ఒక ప్రముఖ ఆధ్మాత్మిక ప్రవచన కర్త. తన ప్రవచనాలతో పండిత, పామరుల మనసులు దోచుకుంటున్నారు.

# ప్రభాస్ ఫుల్ లుక్ లీక్

**నిందితుడిని పట్టుకోండి.. రూ. 5 లక్షల రివార్డు ఇస్తాం: కన్నప్పటీం**




సినిమా : మంచు విష్ణు లీడ్ రోల్ లో నటిస్తున్న మూవీ కన్నప్ప. ఈ చిత్రంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ గెస్ట్ రోల్ చేస్తున్నట్లు విదితమే. ఇంకా ముఖ్య పాత్రల్లో బాలీవుడ్ అక్షయ్ కుమార్, మళయాల స్టార్ మోహన్ లాల్, శరత్ కుమార్ కనిపిస్తున్నారు. ఇటీవల టీజర్ రిలీజ్ చేసినా అందులో ప్రభాస్ నటించిన సీన్ ఉంది. కానీ క్యారెక్టర్ ఏమిటనిది చెప్పలేదు. శనివారం ఈ మూవీకి సంబంధించి ప్రభాస్ లుక్ లీకైంది. ఇప్పటి వరకు కన్నప్పటీం ఆయన క్యారెక్టర్ కనిపిస్తాడో చెప్పకుండా సస్పెన్స్ పెట్టింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఫస్ట్ లుక్ వైరల్ గా మారింది. కాగా, చిత్రబృందం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. నిందితుడిని పట్టిస్తే రూ. 5 లక్షలు ఇస్తామని రివార్డు కూడా ప్రకటించింది.



**కులగణనపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి**

**సర్వేలో మంత్రులు, ఎమ్మెల్యేలను భాగస్వామ్యం అయ్యేలా చూడాలని ఆదేశం**

## సర్వేను గమనిస్తున్న
# యావత్ దేశం

హైదరాబాద్, ప్రజాస్వరం: రాష్ట్రంలో సమగ్ర కులగణనను దేశమంతా గమనిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి పేర్కొన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న సమగ్ర సర్వేపై ఉన్నతాధికారులతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్యూమరేటర్లతో కలెక్టర్లు మాట్లాడి ప్రజల్లో తలెత్తే సందేహాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రజల్లో నెలకొన్న అనుమానాలను వెంటనే నివృత్తి చేయాలని పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనేలా రోజూ సమాచారం ఇవ్వాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కువ సార్లు సర్వేలో భాగస్వాములు అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా పెద్ద కార్యక్రమం, ఇలాంటి కార్యక్రమాన్ని ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్న అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. కృశ్చనీర్ పకడ్బందీగా రూపొందించారు, ఎన్యూమరేటర్లకు బాగా శిక్షణ ఇచ్చారు, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమం ఇది.. మనం చూపే నిబద్ధతపైనే ఈ సర్వే విజయవంతం అవడం ఆధారపడి ఉంటుంది అన్నారు. యావత్ దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న కుటుంబ సర్వేను గమనిస్తుందని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే గొప్పగా ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ప్రతి చిన్న విషయం కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. సర్వేపై కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలోని అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంత కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తాన్య యితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విజయవాడ టు శ్రీశైలం
# సీ ప్లేన్ సర్వీసులు

హైదరాబాద్, ప్రజాస్వరం : ఏపీలో సీ ప్లేన్ టూరిజం సేవలు ప్రారంభం అయ్యాయి. విజయవాడ పున్నమి ఘాట్‌లో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. సీ ప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలానికి చంద్రబాబు, రామ్మోహన్ పయనమయ్యారు.



# క్వెట్టా రైల్వేస్టేషన్లో బాంబు పేలుడు

## 21 మంది దుర్మరణం - గాయపడిన వారు 40 మంది పైనే

ఇస్లామాబాద్: పాకిస్థాన్ లోని క్వెట్టా రైల్వేస్టేషన్ సమీపంలో భారీ బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 40 మంది పైనే గాయపడ్డారు. స్టేషన్ నుంచి రైలు పెషావర్‌కు బయలుదేరుతుండగా బాంబు పేలింది అని అధికారులు తెలిపారు. ఇది ఆత్మాహుతి బాంబు దాడిలా అనిపిస్తోందని, అయితే దానిపై ఇప్పుడే నిర్ధరణకు రాలేమని వెల్లడించారు. దగ్గర దగ్గర మూడు నెలల నుంచి వేర్పాటేవాద గ్రూపుల వారు బెలూచిస్థాన్ పోలీస్ స్టేషన్లు, హైవేలను లక్ష్యాలుగా చేసుకొని పేలుళ్లు జరుపగా 73 మంది చనిపోవడం తెలిసిందే.

